01ATP05F_01ATP05F.qxd 05-06-2025 PM 11:44 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 06 జూన్ 2025 పేజీలు : 04

- 2021లోనే ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు రద్దైతే నీవు ఏం చేశావ్..!?
- వైసీపీ పాదయాత్రను టిడిపి కార్యకర్తలు అడ్డుకోవద్దండి
- ఆర్‌డిటి విషయంలో త్వరలో శుభవార్త వింటారు
- ఎమ్మెల్యేలు, ఎంపిల బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్తా..
- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వెల్లడి

వైసిపి మాజీ ఎంపి తలారి రంగయ్య కళ్యాణదుర్గంలో పాదయాత్ర చేస్తే ఏమొస్తుంది

అనంతపురం, జూన్ 5 ప్రభాతవార్త బ్యూరో

ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆర్డిటికి విదేశీ నిధులు వచ్చే విధంగా ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులిచ్చే విషయంలో త్వరలో జిల్లా ప్రజలు శుభవార్త వింటారని ఈ విషయంలో సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ గట్టిగా ప్రయత్నిస్తున్నారని కళ్యాణదుర్గం ఎంఎల్‌ఏ అమిలినేని సురేంద్ర బాబు వెల్లడించారు. రాజకీయం కోసం వైసీపీ వారు కళ్యాణదుర్గం ప్రాంతంలో పాదయాత్ర చేస్తున్నారని టిడిపి కార్యకర్తలెవరూ పాదయాత్రను అడ్డుకో వద్దని, మీ ఇళ్ళలో ఉండాలని త్వరలో శుభవార్త వింటారని ఆయన వెల్లడించారు. ఆర్‌డిటి సేవలు వెల కట్టలేనివి. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను కేంద్రం పునరుద్ధరించే విధంగా అవసరమైతే ఢిల్లీకి వెళ్లి పోరాడుతామని, ఎమ్మెల్యేలు, ఎంపిలను ఢిల్లీకి తీసుకెళ్లేందుకు కూడా సిద్ధమని టిడిపి నేత, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వెల్లడించారు. మంత్రి పయ్యావుల కేశవ్‌తో కూడా చర్చించి ఢిల్లీలో కేంద్రం పెద్దలపై ఒత్తిడి తీసుకొచ్చి ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను వచ్చే విధంగా సర్వశక్తులు ఒడ్డుతానని ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్‌లు గట్టి ప్రయత్నం చేస్తున్నారని, అయితే కళ్యాణదుర్గంలో వైసిపి మాజీఎంపి తలారి రంగయ్య పాదయాత్ర పేరుతో రాజకీయ ఉనికి కోసం ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. దమ్ముంటే ఢిల్లీకి వెళ్లి ఆర్డిటి విషయంలో పాదయాత్ర చేయాలని వైసిపి నేత మాజీ ఎంపి తలారి రంగయ్యకు సవాల్ విసిరారు. స్థానిక రహదారులు, భవనాలు అతిథి గృహంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశం లో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి)కి విదేశీ నిధులు రాకుండా ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను 2021లోనే రద్దుచేసిందన్నారు. అప్పుడు రాష్ట్రం

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

లో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. తలారి రంగయ్య ఎంపిగా ఉన్నారని గుర్తు చేశారు. అప్పట్లోనే ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను పునరుద్ధరించే విధంగా తలారి రంగయ్య ఎందుకు చర్యలు తీసుకోలేదు..? అప్పట్లో వైసిపి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఎందుకు ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను పునరుద్ధరించలేదని ఎమ్మెల్యే సురేంద్ర బాబు ప్రశ్నించారు. అప్పట్లో కూడా వైసిపి వారికి కేంద్రం పెద్దలకు సంబంధాలు ఉన్నాయి కదా, అప్పట్లో ఎందుకు ఈ పనులు చేయలేకపోయారని ఆయన నిలదీశారు. 2021లో ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను ఆర్డిటికి రద్దు చేస్తే అప్పుడు గట్టి ప్రయత్నం చేయకుండా ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏదో జరిగిందని నిందవేసేందుకు ప్రజల్లోకి అసత్య ప్రచారాన్ని తీసుకెళ్లేందుకు మాజీ ఎంపి తలారి రంగయ్య పాదయాత్ర పేరుతో యత్నిస్తున్నారని ఇది ప్రజలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్డిటి సంస్థ కళ్యాణదుర్గం ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగునిచ్చింది. ఆర్డిటి లేకపోతే అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోతాయని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్డిటికి కేంద్రం నుంచి ఎఫ్‌సి ఆర్‌ఏ అనుమతులు వచ్చే విధంగా నేను శాయాశక్తుల కృషి చేస్తానన్నారు. 2024లోనే ఆర్డిటి విషయంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాశానని, 2024 అక్టోబర్‌లోనే కేంద్ర మంత్రి అమిత్‌షా నుంచి లేఖ అందినట్లు కూడా నాకు వచ్చిందన్నారు. ఆర్డిటి విషయంలో జిల్లా ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణి తదితరులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిశామని ఆయన గుర్తు చేశారు. ఆ సమయంలో సీఎం స్పందిస్తూ .. ఎంపి కృష్ణదేవరాయలకు చెబుతానని, మీరు కూడా ఫాలోఅప్ చేయాలని సీఎం చెప్పినట్లు ఆయన వెల్లడించారు. గత నెలలో రాష్ట్ర మంత్రి నారాలోకేష్ జిల్లాకు వచ్చినప్పుడు ఆర్డిటి అధినేత మాంఛోఫెర్రర్, మేము, మంత్రి లోకేష్‌ని కలిసినట్లు కూడా ఆయన గుర్తు చేశారు. ఈ పరిస్థితుల్లో సీఎంతోపాటు మంత్రి నారాలోకేష్ కూడా ఈ విషయంలో స్పందిస్తున్నారని ఎంపిలు కూడా ఫాలోఅప్ చేస్తున్నారని ఆయన వివరించారు. జిల్లాలోని ఎంపిలు, ఎమ్మెల్యేలు, మంత్రి పయ్యావులకేశవ్‌తో కలిసి చర్చించి ఆర్డిటి విషయంలో ఢిల్లీకి వెళ్లి తమవంతు గట్టిగా కృషి చేసి సాధించుకుంటామని ఆయన వెల్లడించారు. కాగా రాష్ట్రంలో వైసిపి వెన్నుపోటు దినం పేరుతో నిరసనలు చేసే హక్కు లేదని, వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి చెల్లికి, తల్లికి వెన్నుపోటు పొడిచారని, బాబాయ్ వివేకానందరెడ్డి వెన్నుపోటుతో చంపించారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో దేశ ప్రధాని నరేంద్రమోదీ సహాయ సహకారాలతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లేందుకు సర్వశక్తులు వడ్డుతున్నారని ఎమ్మెల్యే సురేంద్రబాబు వెల్లడించారు.

టిడిపి నేత సుధాకర్ నాయుడు హత్యకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి అనుచరుల స్కెచ్ ..?

- హత్యకు రెక్కి నిర్వహించారని పోలీసుల అనుమానం - ఇద్దరి మధ్య మధ్యం వ్యాపారంలో గొడవలే కారణమా ?
- దగ్గుపాటి, సుధాకర్ నాయుడుని అమరావతికి పిలిపించి దండించిన అగ్రనేతలు - ఈ విషయంలో పోలీసులు ఏం తేల్చనున్నారు

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, సుధాకర్‌నాయుడు

అనంతపురం, జూన్ 5 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనుచరులు టిడిపి నేత లిక్కర్ డాన్‌గా గుర్తింపు ఉన్న సుధాకర్‌నాయుడుని హత్య చేసేందుకు కుట్ర పన్నినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు తెలియవచ్చింది. సుధాకర్‌నాయుడుని హత్య చేసేందుకు ఎమ్మెల్యే దగ్గుపాటి అనుచరులు రెక్కి కూడా నిర్వహించినట్లు పోలీసులదర్యాప్తులో తేలినట్లు విశ్వసనీయ సమాచారం. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టిడిపి నేత సుధాకర్‌నాయుడుని టిడిపి అధిష్టాన వర్గం అమరావతికి పిలిపించి బుధవారం రోజు ఇద్దరికి కోటింగ్ ఇచ్చింది. టిడిపి రాయలసీమ జోన్ ఇన్‌చార్జ్ రవీంద్ర ప్రత్యేకంగా ఇద్దరిని కూర్చోబెట్టుకుని ఇద్దరు విబేదాలు వీడనాడి పార్టీ కోసం కలిసి పని చేయాలని హెచ్చరికలు చేసి సర్ది చెప్పి పంపినట్లు తెలియవచ్చింది. ఈ సంఘటన భహిర్గతం కావడంతో ఆలస్యంగా జరిగిన గొడవలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. వివరాలలోకి వెళ్తే.. రాష్ట్రస్థాయి ఇంటెలిజెన్స్ అధికారుల బృందానికి విశ్వసనీయ సమాచారం అందింది. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనుచరులు అనంతపురం టిడిపి నేత సుధాకర్ నాయుడుని హత్య చేసేందుకు కుట్ర పన్నుతున్నారని పక్కా సమాచారం అందింది. ఆ సమాచారాన్ని ఇంటెలిజెన్స్ ముఖ్యులు అనంతపురం జిల్లా ఎస్పీ డి.జగదీష్‌కు చేరవేయడంతో ఎస్పీ నేతృత్వంలోని అధికారుల బృందం అలర్ట్ అయింది. జిల్లా ఎస్పీ తాజా దర్యాప్తులో కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి అనుచరులు భూదందాలకు, దౌర్జన్యాలకు దిగుతున్నారని, ఫిర్యాదుల్లో వచ్చినట్లు సమాచారం. ఇదే సమయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి అనుచరులు, సమీప బంధువులు కొందరు మద్యం సేవించి సుధాకర్‌నాయుడుని హత్య చేసే విషయాన్ని చర్చించుకున్నట్లు ఆ విషయం ఇటు పోలీసులకు, అటు సుధాకర్‌నాయుడుకు సమాచారం లీకైనట్లు తెలియవచ్చింది. అయితే అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధికార పార్టీలో ఉండటంతో భూ తగాదాల విషయంలో ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకునే విషయంలో పోలీసు అధికారులు నాన్చుతూ వచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రాష్ట్రస్థాయి ఇంటెలిజెన్సీ అధికారులు తాజాగా ఇచ్చిన సమాచారం ప్రకారం ఎమ్మెల్యే దగ్గుపాటి అనుచరులు, టిడిపినేత సుదాకర్‌నాయుడును హత్యకు కుట్ర పన్నుతున్నారని సమాచారాన్ని చేరవేయడంతో జిల్లా ఎస్పీ జగదీష్ ప్రత్యేకంగా టిడిపి నేత సుధాకర్‌నాయుడుని, ఆయన సతీమణిని జిల్లా ఎస్పీ కార్యాలయానికి పిలిపించుకుని మాట్లాడినట్లు జరిగిన సంఘటనలను ఆరాతీసినట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా తన దర్యాప్తులో వెల్లడైన విషయాలను రాష్ట్రస్థాయి పోలీసు ఉన్నతాధికారులకు చేరవేయడంతో టిడిపి అధిష్టాన వర్గం స్పందించి, టిడిపి రాయలసీమ ఇన్‌చార్జ్‌రవీంద్రద్వారా వారిద్దరిని పిలిపించి చర్చించినట్లు తెలియవచ్చింది. ఈ విషయంలో ఇటు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కానీ, అటు టిడిపి నేత సుధాకర్‌నాయుడుకానీ బహిరంగంగా వ్యాఖ్యలు చేయలేదు. గురువారం మీడియాలో, సోషల్‌మీడియాలో వార్తలు గుప్పుమన్నా ఇటు నేతలు కానీ, అటు పోలీసు అధికారులు కానీ బహిరంగంగా ఏమీ చెప్పలేదు.

మద్యం వ్యాపార లావాదేవీలే కారణమా..? :

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టిడిపినేత సుధాకర్‌నాయుడు మధ్య మద్యం వ్యాపార లావాదేవీల్లో వచ్చిన విబేదాలే ఇందుకు కారణమని తెలుస్తోంది. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎక్కువ మద్యం షాపులను టెండర్లలో చేజిక్కించుకున్నారు. రుద్ర వైన్స్ పేరుతో ఎమ్మెల్యే వర్గీయులు సాపులు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నేతృత్వంలో చేజిక్కించుకున్న మద్యం షాపులకు సంబంధించిన వ్యవహారంలో టిడిపినేత సుధాకర్‌నాయుడు కూడా పెట్టుబడులు పెట్టినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది. మద్యం వ్యాపారంలో సుధాకర్‌నాయుడు దిట్ట. గతంలోనే మద్యం వ్యాపారం నిర్వహించి లిక్కడర్ డాన్‌గా పేరుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం షాపులకు టెండర్ల విధానాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మెజార్టీ నియోజకవర్గాల్లో టిడిపి ఎమ్మెల్యేలు ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్యం వ్యాపారాల్లో తలదూర్చారని బలంగా ఆరోపణలు ఉన్నాయి. ఇందులో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మద్యం షాపులను చేజిక్కించుకునేందుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, సుధాకర్‌నాయుడు తదితరులతో కలిసి గట్టి ప్రయత్నం చేయడం అందులో భాగంగా ఎక్కువ షాపులు వారికే దక్కాయి. అయితే మద్యం షాపుల్లో వచ్చిన లాభాలను ఎమ్మెల్యే దగ్గుపాటి వర్గీయులు టిడిపి నేత సుధాకర్‌నాయుడుకు పంచలేదని ఆరోపణలు ఉన్నాయి. ఇదే సమయంలో అనంతపురం అర్బన్‌లో మద్యం ధరలను పెంచాలని దుకాణాదారులు యత్నిస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది, ఇది మంచిదికాదంటూ సుధాకర్‌నాయుడు వారికి చెప్పినట్లు తెలియవచ్చింది. ఈ విధంగా వివిధ కారణాల వల్ల ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టిడిపినేత సుధాకర్‌నాయుడుకు మధ్య విబేదాలు అంతర్గతంగా ఎక్కువవుతూ వచ్చినట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలో ఆ ఇద్దరి నేతలను టిడిపి అధిష్టాన వర్గం అమరావతికి పిలిపించి గట్టిగా వార్నింగ్ ఇచ్చిన సంఘటన బయటికి రావడంతో ఆలస్యంగా జరిగిన సంఘటనలన్నీ వెలుగులోకి వచ్చాయి. ఈ పరిస్థితుల్లో జిల్లా పోలీసు యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాల్సింది.

వేరుసెనగ విత్తనం నాణ్యతగా ఉంటేనే తీసుకోండి

- కలెక్టర్‌తో కలిసి వేరుసెనగ విత్తన పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత

కలెక్టర్‌ను, ఎమ్మెల్యే పరిటాల సునీతను సన్మానిస్తున్న దృశ్యం,విత్తన వేరుశనక్కాయలను పంపిణీ చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే పరిటాల సునీత

ఆత్మకూరు, జూన్ 5 ప్రభాతవార్త

ప్రభుత్వం పంపిణీ చేస్తున్న వేరుసెనగ విత్తనం నాణ్యతను ఒకటికి రెండు సార్లు పరిశీలించి తీసుకోవాలని.. ఎక్కడైనా నాణ్యత లోపిస్తే వెంటనే వెనక్కు ఇవ్వాలని రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఆత్మకూరు మండలం, పంపనూరు రైతుసేవా కేంద్రంలో రైతులకు విత్తన వేరుశెనగ పంపిణీని ఆమె జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. ఇటీవల చెన్నేకొత్తపల్లిలో వేరుసెనగ విత్తనం గోదాంని పరిశీలించినప్పుడు.. ఒకే బస్తాలో ఐదారు రకాలు కలిసి ఉందని ఆలోడ్ వెంటనే వెనక్కు పంపినట్టు చెప్పారు. రైతులు కూడా నాణ్యత చూసుకుని తీసుకోవాలని ఈ విషయంలో ఎక్కడా రాజీపడవద్దని సూచించారు. జిల్లాకు ఇప్పటి వరకు 50వేల క్వింటాళ్లు మాత్రమే వచ్చిందని రైతుల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో విత్తనం త్వరగా తెప్పించాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే వేరుసెనగ సాగు చేసే రైతులు మాత్రమే విత్తనం తీసుకోవాలని.. దానిని బయట మార్కెట్లో విక్రయించాలని చూడవద్దన్నారు. ప్రభుత్వం ఎంతో ఖర్చు భరిస్తూ సబ్సిడీ పై విత్తనం అందిస్తోందన్నారు. ఇలాంటి సమయంలో దీనిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. మరోవైపు పలు అంశాల పై జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే సునీత వినతిపత్రం అందజేశారు. ఆత్మకూరు మండలంలో తోపుదుర్తి రిజర్వాయర్ కోసం 700 ఎకరాల భూసేకరణ చేయాలని గతంలో ప్రయత్నం చేశారన్నారు. కానీ అక్కడ రిజర్వాయర్ నిర్మించలేదన్నారు. ఆ రైతులకు బ్యాంకుల్లో లోన్ల విషయంలో బ్యాంకర్లు పెండింగ్‌లో ఉంచారన్నారు. రైతులు సాగులో ఉన్న నేపథ్యంలో రుణాలు రెన్యూవల్, కొత్త రుణాలు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు.

విత్తన పంపిణీపై నిరంతరం పర్యవేక్షణ, నిఘా ఉండాలి..:

జిల్లా కలెక్టర్ ప్రస్తుతం వేరుసెనగ విత్తన పంపిణీ జరుగుతున్న నేపథ్యంలో వ్యవసాయశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సూచించారు. గత ఏడాది 40శాతం అధికంగా వర్షం వచ్చినా సకాలంలో రాకపోవడం వలన రైతులు నష్టపోయారన్నారు. ఈ ఏడాది కూడా 40శాతం అధికంగా వర్షం ఉంటుందని శాస్త్రవేత్తలు సూచించారన్నారు. అయితే సకాలంలో వర్షాలు వస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత స్వతహాగా రైతు కావడం వలన తనకు ఎప్పుడూ వ్యవసాయ పరంగా చాలా విలువైన సూచనలు, సలహాలు ఇస్తుంటారని ఇవి తనకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. వీటిని ఒక్కోసారి జిల్లా అంతటా అమలు చేస్తుంటామన్నారు. ఇలాంటి విలువైన సలహాలు ఇస్తున్న ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు చెబుతున్నట్టు కలెక్టర్ తెలిపారు. వేరుసెనగ పంపిణీపై కూడా ఎమ్మెల్యే ఇచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. జిల్లాలో వేరుసెనగ విత్తన నాణ్యతగా నిఘా, పర్యవేక్షణ ఉండాలన్నారు. జిల్లాలో 14చోట్ల ప్రాసెసింగ్ సెంటర్లు ఉన్న నేపథ్యంలో వ్యవసాయశాఖ అధికారులు తరచూ వీటిని పరిశీలించాలన్నారు. గ్రామ స్థాయిలో కూడా వ్యవసాయశాఖ సిబ్బంది విత్తనం పరిశీలించిన తర్వాతనే తీసుకోవాలన్నారు. విత్తన పంపిణీకి వారం పది రోజుల ముందు నుంచి ముమ్మరంగా తనిఖీలు ఉండాలన్నారు. రైతులకు కూడా ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందించాలని కలెక్టర్ సూచించారు.

సంక్షేమ శాఖల్లో పోస్టుల కోసం పోటా పోటీ...!

ఏ పోస్టుకు ఏ అధికారి వస్తారన్నది సోమవారం లోపు స్పష్టత

అనంతపురం న్యూటౌన్, జూన్ 5 ప్రభాతవార్త

ఈనెల 9వ తేదీ వరకు ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలు జరుగుతున్నాయి. జిల్లాలోని సంక్షేమ శాఖల్లో పోస్టులు కోసం పోటా పోటీ నెలకొంది. జిల్లా అధికారి, డివిజన్ అధికారి, సూపరింటెండెంట్ పోస్టులు కోసం పైరవీలు కొనసాగుతున్నాయి.



అనంతపురం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖకు దాదాపు గత మూడు నెలలుగా రెగ్యులర్ డీడీలేరు. దీంతో గుత్తి ఏఎస్‌డబ్ల్యూ వోగా పనిచేస్తున్న రాధికకు డీడీ (ఎఫ్‌ఏసీ)గా అదనపు బాధ్యత లు అప్పగించడంతో ఫిబ్రవరి 17న బాధ్యతలు స్వీకరించారు. ఆఅధికారిణికిమే 22న డీఎస్‌డబ్ల్యూ వోగా పదోన్నతి కల్పిస్తూ అన్నమయ్య జిల్లాకు బదిలీ చేస్తూ డైరెక్టర్ ఉత్ర్వులు జారీ చేసింది. ఆ అధికారిణి ఈనెల 2న రిలీవ్ అయ్యారు. ఇన్‌ఛార్జ్ బాధ్యతలు డీటీడ బ్ల్యూవో రామాంజినేయులుకు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఆ అధికారి ణి అనంతపురం జిల్లా అధికారిగా కొనసాగేందుకు గత కొన్నిరోజులుగా ప్రయత్నాలు చేశారు. కానీ ఆ ప్రయత్నాలు ఫలించలేదు. ఆ తర్వాత తాజాగా జిల్లా పర్యటనకు వచ్చిన ఆ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీని కలిసి తనకు కర్నూల్ జిల్లా అధికారిగా బదిలీ చేయాలని లెటర్ రాసిచ్చారు. కనీసం అనంతపురం జిల్లా అయినా ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. అయితే ఆ అధికారిణిది సొంత జిల్లా అనంతపురం జిల్లా కావడంతో జిల్లాలో పోస్టింగ్ ఇవ్వడానికి నిబంధ నలు అడ్డు వస్తున్నాయి. దీంతో చేసేదేమి లేక కర్నూల్ జిల్లాకు బదిలీ కావడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అంతే కాకుండా ప్రకాశం జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీగా పనిచేస్తు న్న లక్ష్మానాయక్ అనంతపురం లేదా కర్నూల్ జిల్లాకు బదిలీ చేయాలని తానే స్వయంగా డైరెక్టర్‌కు లెటర్ రాసిచ్చారు. ఆయన గతంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉరవ కొండ, అనంతపురం ఏఎస్‌డబ్ల్యూవోగా, డీఎస్‌డబ్ల్యూవో పనిచేస్తూ కొంతకాలం డీడీ (ఎఫ్‌ఏసీ)గా పనిచేసిన అనుభవం కూడా వుంది. అయితే ఆయనది సొంత జిల్లా నంద్యాల. అయితే తనకు రెండేళ్లు మాత్రం సర్వీసు ఉంది, అందు వలన కర్నూల్‌లో పోస్టింగ్ ఇవ్వాలని పట్టువట్టి నట్లు తెలిసింది. ఒక వేళ అనంతపురం జిల్లాలో పోస్టింగ్ ఇస్తే, ఆ అధికారిణికి కర్నూల్ జిల్లాలో పోస్టింగ్ ఇస్తారని ఆ శాఖలో ప్రచారం జరుగు తుంది. అంతేకాకుండా ఆ శాఖ జిల్లాకార్యా లయంలో రెండు సూపరింటెండెం ట్ పోస్టులునా న్నాయి. అందులో ఒక సూపరింటెం డెంట్ రవికాం త్ గత నెల 31న పదవీ విరమణ పొందడంతో ఆ పోస్టు ఖాళీగా ఏర్పడింది. మరొక పోస్టులో పనిచేస్తున్న వెంకటలక్ష్మికి పదేళ్లు సర్వీసు పూర్తి కావడంతో ఆ పోస్టు కూడా ఖాళీ కానుంది. కడప జిల్లాలో సూపరింటెండెట్‌గా పనిచేస్తున్న రజియా ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఓ పోస్టులోకి రావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.

బదిలీ కోసం బీసీ వెల్ఫేర్ డీడీ ప్రయత్నం:

4-4-2022న అనంతపురం జిల్లా బీసీ వెల్ఫేర్ డీడీగా పనిచేస్తున్న ఖూష్బు కొఠారి 4-4-2022 నుండి జిల్లాలో పనిచేస్తున్నారు. గత ఎడాది జరిగిన బదిలీల్లోనే అప్పుడు ఖాళీగా ఉన్న తిరుపతి జిల్లా డీడీ పోస్టు కోసం ప్రయత్నాలు చేసింది. అయితే ఆ ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో ప్రస్తుతం జరుగుతున్న బదిలీల్లో తిరుపతి, ప్రకాశం, కాకినాడ జిల్లాలకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. అయితే తిరుపతి జిల్లాలో ప్రస్తుతం పనిచేస్తున్న జిల్లా అధికారి రాజేంద్రకుమార్‌రెడ్డి భార్య అనంతపురం జిల్లా వ్యవసాయ శాఖలో ఏవోగా పనిచేస్తుంది. అందువలన ఆయన స్పౌజ్ కింద అనంతపురం జిల్లాకు వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. ఆయన అనంతపురం జిల్లాకు వస్తే ఇక్కడ పనిచేస్తున్న డీడీ ఖుష్బూ కొఠారి తిరుపతికి వెళ్లడానికి ఎలాంటి అడ్డంకులు ఉండవు. కానీ ఆయన్ను శ్రీ సత్యసాయి జిల్లాకు రావాలని ఓ ప్రజాప్రతినిధి కోరినట్లు తెలిసింది. అయితే ఆయన ఈ రెండు జిల్లాల్లో ఏదో ఒక జిల్లాకు మాత్రం ఖచ్చితంగా వస్తారని ప్రచారం జరుగుతోంది. అయితే డీడీని లూప్‌లైన్‌లో వెళ్లాలని ఆ శాఖ డైరెక్టరేట్‌లోని ఓ అధికారి చెప్పినట్లు తెలిసింది. అంతే కాకుండా జిల్లా కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న నాగరత్నమ్మ కడప జిల్లాకు వెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. అక్కడ పనిచేస్తున్న సూపరింటెండెంట్ ఆంజినేయులు అన్నమయ్య జిల్లాకు వెళ్లడానికి ప్రయత్నం చేశారని, తర్వాత

మిగతా 3 లో..

ప్రజల కోసమే పాదయాత్ర పార్టీ మనుగడ కోసం కాదు- తలారి రంగయ్య

- ఆర్‌డిటిని కాపాడుకోవడం కోసమే పాదయాత్ర - పేద ప్రజల ఆరోగ్యం పట్ల రాజకీయం చేయొద్దండి

మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య, పాదయాత్రకు వచ్చిన వైసీపీ నాయకులు

బ్రహ్మసముద్రం మే 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బొమ్మగానే పల్లి గ్రామంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య కళ్యాణదుర్గం సమన్వయకర్త చేపట్టిన సేవ్ ఆర్‌డిటి సేవ్ అనంతపూర్ కార్యక్రమం కు తెదేపా నాయకులు అడ్డుకోవడం పట్ల తలారి రంగయ్య మండిపడ్డాడు ప్రజల అవసరాల కోసం మంచో ఫెర్రర్ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని చేపట్టిన ఆర్డిటి సంస్థకు ఎఫ్‌ఏఆర్‌సి రెన్యువల్ చేయకుండా పేద ప్రజలఆరోగ్యాన్ని పట్టించుకోకుండా కూటమి ప్రభుత్వం నేనుచేస్తున్న పాదయాత్రను అడ్డుకోవడం సిగ్గుచేటు నేనుచేస్తున్న పాదయాత్రలో వైసీపీ జెండాలను తీసుకోకుండా జాతీయ జెండా ఆర్డిటి జెండాపట్టుకొని ప్రశాంతంగా పాదయాత్ర చేస్తున్న మమ్మల్ని అడ్డుకోవడంపట్ల ప్రజలే విమర్శలు గుప్పిస్తున్నారు ఆర్డిటిని కా

02ATP27_02ATP27.qxd 05-06-2025 PM 10:51 Page 1

టిడిపి కన్వీనర్‌ల నియామకం

హిందూపురం జూన్ 6 ప్రభాతవార్త

నూతన కన్వీనర్లను అభినందిస్తున్న దృశ్యం

హిందూపురం నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ నూతన కన్వీనర్లను నియమించింది. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఉదయం నియోజకవర్గ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు సీల్డ్ కవర్ ఓపెన్ చేసి పేర్లను ప్రకటించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఎంపిక చేసిన పేర్లను తాను వెల్లడిస్తున్నట్లు చెప్పారు. హిందూపురం టౌన్ అధ్యక్షులుగా ఏ వెంకటేష్, హిందూపురం మండలం హెచ్ ఎన్ రాము, లేపాక్షి అభిలాష్, చిలమత్తూర్ శ్రీనివాసులు యాదవ్ నియమితులయ్యా రు. కాగా కన్వీనర్లతోపాటు కోఆర్డినేటర్లను వేశారు. పై నుంచి వరుసగా.. కౌన్సిలర్ రాఘవేంద్ర, సర్పంచ్ మంజునాథ్, లేపాక్షి సర్పంచి జయప్ప, రంగారెడ్డి లను నియమించారు. అనంతరం పార్టీ నూతన కన్వీనర్లు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటేష్ తదితరులను మున్సిపల్ చైర్మన్ రమేష్, టిడిపి జిల్లా అధ్యక్షులు అంజనప్ప, మాజీ చైర్మన్ అనిల్ కుమార్ తదితరులు బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు.

హిందూపురం టౌన్ జూన్ 05 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమైతుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వడ్డే అంజనప్ప అన్నారు. జూన్ 4వ తేదీ వెన్నుపోటు దినంగా వైఎస్ఆర్సిపి ప్రకటించి నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు వైసిపికి కౌంటర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డే అంజన్నప్ప తదితరులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి వేగం పుంజుకుందని పోలవరం అమరావతి తదితర అభివృద్ధి వికేంద్రీకరణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజినరీ లీడర్ అని ఆయనను అభినందించాల్సింది పోయి వైసిపి ఇలా ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అటు రాష్ట్రాన్ని ఇటు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నదే వారి ఆకాంక్షాన్ని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు కృషి చేసే చంద్రబాబు నాయుడు పై వైసీపీ విమర్శలు మానుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్, శ్రీదేవి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యోగా దినచర్యలో భాగం

యోగాసనాలు చేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్ జూన్ 05 ప్రభాతవార్త

యోగా అన్నది ప్రతి ఒక్కరికి దినచర్యలో భాగంగా మారాలని వివేకానంద యోగా కేంద్రం నిర్వాహకులు బద్రీనాథ్ అన్నారు. గురువారం హిందూపురం పట్టణంలోని సుగురు ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో యోగా మాతోత్సవాల సందర్భంగా యోగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ యోగ డే వేడుకలు హిందూపురం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల క్రీడా మైదానంలో పదివేల మందితో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగాలో పాల్గొనేవారు పుట్టపర్తి నందు పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, కరే రమేష్, వెంకటేష్ బాబు, సదానంద, దేవాంగం శంకరప్ప, లోకేష్, వెంకటేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చెట్లు పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

బ్రహ్మసముద్రం జూన్ 5 ప్రభాతవార్త

చెట్లు నాటుతున్న దృశ్యం

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నాగిరెడ్డి పల్లి అంగన్వాడీ కేంద్రం లో పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో చెట్లను విరివిగా నాటుదాం, వాతావరణ కాలుష్యాన్ని తగ్గిద్దాం. పచ్చని చెట్లు ప్రగతి కి మెట్లు. మనం పీల్చుకొనే గాలి మరియు వర్షాలు బాగా కురవాలన్న చెట్లు ఎంతో దోహద పడతాయని మరియు ప్రతి బిడ్డ పుట్టినరోజున చెట్టు నాటాలి, మరియు సంరక్షించాలి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి అని వివరించారు. ఈ కార్యక్రమం లో సూపర్ వై జ ర్ రామాంజన మ్మ, పంచాయతీ సెక్రటరీ మంజుల, అంగన్వాడీ టీచర్ లు నాగమణి, చెన్నమ్మ, హెల్పర్ శివలింగమ్మ, పిల్లలు, ఎర్రిస్వామి, మల్లికార్జున, హరీష్, తల్లులు పాల్గొన్నారు

నూతన హెచ్ఎల్సి డిఈ ని కలిసిన టిడిపి నాయకులు

కనేకల్లు , జూన్ 05 ప్రభాతవార్త

కనేకల్ హెచ్ఎల్సి నూతన డీఈగా దివాకర్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. టిడిపినాయకులు కన్వీనర్‌లాలెప్ప చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్. మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా క్లస్టర్ ఇంచార్జ్ చాంద్ భాష మాజీ ఎంపీపీ కవిటు మాబు క్రాసింగ్ ఆది పాల్గొని నూతన డిఈ దివాకర్ రెడ్డికి శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా చెరువు సంఘం అధ్యక్షులు బిటిరమేష్ మాట్లాడుతూ హెచ్ ఎల్సి ఆయకట్ట కిందఉన్న రైతులసమస్యలను వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు.

ప్రమాణస్వీకారాన్నివిజయవంతం చేయండి

మార్కెట్ యార్డ్ చెర్మెన్.. హనుమంతరెడ్డి పిలుపు

రాయదుర్గం జూన్ 5ప్రభాతవా ర్త

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు యువ నేత, మంత్రివర్యులు నారా లోకేష్ రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవశ్రీనివాసులు ఆశీస్సులతో, యువనేత, భవిష్యత్ నేత కాలవ భరత్ సహకారంతో రాయదుర్గం మార్కెట్ యార్డు చైర్మన్ గా ఈనెల 8 వ తేదీన(ఆదివారం) ఉదయం 10 గంటలకు రాయదుర్గం మార్కెట్ యార్డు ఆవరణలో నేను, నాతోపాటు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయబోతున్నాం. ఈ కార్యక్రమం విజయ వంతంచేయాలనీ మార్కెట్ యార్డ్ చెర్మెన్ హనుమంతరెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భందా ఆయన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల వారు, అలాగే రైతులు, వ్యాపారులు, నా శ్రేయోభిలాషులు, ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా ఆహ్వానం పలికారు.

పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న... బండి

డి. హిరెహాళ్, జూన్ 5, (ప్రభాతవార్త)

వధూవరులను ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప ఆ సేవా సమితి సభ్యులు, మిత్రులతో కలిసి వివాహ, గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఆయన రాయదుర్గం, గుమ్మగట్ట మండలాల్లో కళ్యాణ మండపం, నూతన వధూవరులు స్వగృహాల్లో జరిగిన పెళ్లి కార్యక్రమాల్లో పాల్గొని నూతన దంపతులకు అభినందనలు తెలిపారు. ఈ నేపథ్యంలో భూధర్తి వారి పెళ్లి ఆహ్వానం మేరకు రాయదుర్గం మండలం విప్రమలై లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఆవరణలోని లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని మల్లికార్జున, సం ధ్య నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం గుమ్మగట్ట మండలం పైదెడ్డలో జరిగిన రామన్న వారి పెళ్లి పిలుపు మేరకు నూతన వధూవరులు రవి, ఉష లను దీవించారు. రాయదుర్గం పట్టణంలోని కోతి గుట్టలో నూతన గృహప్రవేశం చేసిన నక్క వెంకటేశులు, లక్ష్మీదేవి దంపతుల పిలుపుమేరకు నూతన గృహప్రవే శ వేడుకల్లో పాల్గొని దంపతులకు అభినందనలు తెలిపి సత్యనారాయణ స్వామి వారి పూజలో పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆయన ముందుగా నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపి మూడుముళ్లతో ఒక్కటేనా మీ వివాహ బంధం రాబోవు తరాలకు ఆదర్శం కావాలని ఆయన వధూవరులకు తెలిపారు. మీ ఈ నూతన జీవన ప్రయాణంలో ఎలాంటి మనస్పర్థలు లేకుండా మీ వివాహ బంధం సౌఖ్యంగా ఉండాలని సుఖంగా జీవించాలని ఆయన వధూవరులకు ఆశీస్సులు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో ఆయన వెం ట మీడియా సలహాదారులు బోయపాటి ప్రకాష్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, మిత్రులు విరామ ఉద్యోగి గొల్ల గోపాల్, లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ సభ్యులు బండి గొల్ల నాగరాజు, తిప్పే స్వామి, హనుమంతు, గంగాధరప్ప, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

విజేతలకు బహుమతులు ప్రధానం

డి. హిరేహాళ్, జూన్ 5, (ప్రభాతవార్త)

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా ముగింపు కార్యక్రమంలో విజేతులైన విద్యార్థులకు గ్రంథాలయాధికారిణి హెచ్. ఉషారాణి ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు. గురువారం డి. హిరేహాళ్ మండలం కేంద్రంలోని గ్రంథాలయం లో గ్రంథాలయాధికారిణి వేసవి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం నిర్వహించి చిన్నారులకు చిత్రలేఖనం, క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వేసవి శిక్షణ కార్యక్రమం విడతలు వారిగా ఏప్రిల్ 4 నుండి జూన్ 6 వరకు చిన్నారుల తో నిర్వహించడం జరిగిందని నేటితో శిక్షణ ముగింపు కార్యక్రమం చేపట్టడం జరిగిందని గ్రంథాలయాధికారిణి వివరించారు. వరకు నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు ముగింపు కార్యక్రమంలో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులు బొమ్మలు గీయడం, స్వచ్ఛ ఆంధ్ర మీద వ్యాసం రాయడం, క్విజ్ లాంటి వివిధ రకాలైన పోటీలు నిర్వహించడం జరిగిందని గ్రంథాలయాధికారిని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు గాయత్రి, విజయ పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులైన విద్యార్థులతో పాటు పలువురు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

పాదయాత్రను అడ్డుకున్న మండల తెదేపా నాయకులు

రోడ్డుపై బైఠాయించిన కన్వీనర్ తెదేప నాయకులు

బ్రహ్మసముద్రం జూన్ 5 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం రాయలప్పదొడ్డి గ్రామం వద్ద తెదేపా మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు మండల వ్యాప్తంగా ఉన్న నాయకులు కార్యకర్తలతో కలిసి తలారి రంగయ్య నిర్వహిస్తున్న పాదయాత్రను ముందుకు సాగనివ్వకుండా రోడ్డుపై బైఠాయించారు తలారి రంగయ్య

పోలీసుల బందోబస్తు దృశ్యం

చేస్తున్న పాదయాత్ర రాజకీయ లబ్ధి కోసమే గాని ఆర్డిటి సంస్థ ప్రజల కోసం కాదని అన్నారు ఆర్డిటిని రెన్యువల్ చేయకుండా చేసినప్పుడు ఎంపీగా ఉన్న తలారి రంగయ్య మాట్లాడని రంగయ్య రాజకీయ లబ్ధి కోసమే పాదయాత్ర చేపడుతున్నాడని ఆర్ డి టి సంస్థ అన్నది రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల బాధ్యత జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్ డి టి సంస్థ జిల్లాలో పాదయాత్ర చేయకుండా కళ్యాణదుర్గం నియోజకవర్గం లో పాదయాత్ర చేపట్టడం వెనుక రాజకీయం ఉందని మా ఎమ్మెల్యే ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆర్డిటి సంస్థల ఎన్నికల కోసం అహర్నిశల ముఖ్య నాయకులతో కలిసి ఆర్డిటిని కాపాడుదామని చూస్తుంటే రాజకీయ లబ్ధి కోసం తలారి రంగయ్య పాదయాత్ర చేసి ప్రజల కోసమే పాదయాత్ర చేస్తున్నట్లు కవర్ చేస్తున్నారని మండిపడ్డారు ఇప్పటికైనా ఆర్డిటి సంస్థ బాగు కోరే తలారి రంగయ్య ఢిల్లీలో ధర్నా చేసి ఆర్ డి టి ని కాపాడాలి గాని కళ్యాణదుర్గంలో పాదయాత్ర చేయడం వల్ల ప్రయోజనం లేదని ఇప్పటికైనా రాజకీయ ప్రయోజనాలు పక్కన పెట్టి పాదయాత్ర నిలిపివేసి సంస్థ రెన్యువల్ కోసం ఢిల్లీలో ధర్నా చేసుకోవాలని రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న పాదయాత్రను ముందుకు సాగనివ్వకుండా అడ్డుపడతామని మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు అన్నారు.

ముగిసిన వేసవి శిక్షణా తరగతులు

గుత్తి, జూన్ 5 ప్రభాతవార్త : స్థానిక పౌర శాఖ గ్రంథాలయంలో గత 45 రోజులుగా జరుగుతున్న వేసవి శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, ఏసి సుబ్బన్న, సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి జిల్లా ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి(కలెక్టరేట్), జూన్ 5, ప్రభాతవార్త

మొక్కలు నాటుతున్న జిల్లా ఎస్పీ వి.ర త్న

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణను బాధ్యతగా తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలతో గురువారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఎస్పీ ఆధ్వర్యంలో ఏ ఆర్ పోలీస్ అధికారులు సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత వాతావరణం అందించాలని, రాష్ట్రంలో వాయు కాలుష్యాన్ని తగ్గించాలన్న లక్ష్యంతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కోసం జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ ,పోలీస్ స్టేషన్లు, ఆఫీసులలో మొక్కలు నాటాలని అధికారులకు, సిబ్బందికి ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు, ఏఆర్‌డిఎస్‌పి, శ్రీనివాసులు, ఎస్బి సిఐ, బాల సుబ్రహ్మణ్యంరెడ్డి, ఆర్ఐలు వలి, మహేష్, డిసీఆర్‌బీసీఐ శ్రీనివాసులు సోషల్ మీడియా ఎస్ఐ ముని ప్రతాప్, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్సీ పరీక్షల నిర్వహణకు పటిష్ట భద్రత- జిల్లా ఎస్పీ వి.ర త్న

పుట్టపర్తి, జూన్ 5, ప్రభాతవార్త

సంస్కృతి కళాశాల వద్ద పోలీస్, రెవెన్యూ అధికారులతో ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లాఎస్ పి వి.రత్న

మెగా డీఎస్సీ పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభం కానుండడంతో పరీక్ష సెంటర్ వద్ద పటిష్టమైన పోలీసు భద్రతాపరమైన ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్పీ వి.రత్న తెలియజేశారు. మెగా డీఎస్సీ పరీక్షలు జూన్ 6వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరగనున్నాయి. ఇందుకోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సమీపంలోని బీడిపల్లి వద్ద ఉన్న సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగునున్న మెగా డీఎస్సీ పరీక్ష కేంద్రాన్ని గురువారం పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, రెవెన్యూ అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ ఏర్పాట్లు సౌకర్యాలను పరిశీలించారు . ఈ పరీక్ష ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు తిరిగి 2:30 గంటల నుండి 5:30 వరకు ఉంటుందన్నారు. మెగా డీఎస్సీ పరీక్ష విధానం కంప్యూటర్ బేస్డ్ విధానంలో జరుగుతుందన్నారు . పరీక్ష రాసే అభ్యర్థులు సమయంలోపే పరీక్ష కేంద్రంలోకి చేరుకోవాలన్నారు. ప్రతి అభ్యర్థి హాల్ టికెట్ తో రావాలన్నారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, మరియు ఇతర వస్తువులు పరీక్ష హాల్లోకి అనుమతించబోమన్నారు. డి ఎఫ్ ఎం డి ద్వారా ప్రతి అభ్యర్థిని చెకింగ్ చేయాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలియజేశారు. పరీక్షకేంద్రం చుట్టూ ఎలాంటి జిరాక్స్ మరియు కంప్యూటరు కేంద్రాలను తెరవరాదన్నారు. 144 సెక్షన్ తోపాటు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు.పరీక్ష కేంద్రం సమీపంలోని 5, కిలోమీటర్ల చుట్టూ ఎలాంటి సమావేశాలు కానీ ఆందోళన కానీ చేయకూడదని, వాటికి నిషేధం అన్నారు. పరీక్ష కేంద్రం వద్ద ఏలాంటి సంఘటనలు జరగకుండా సంబంధిత పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. పటిష్ట పోలీసు భద్రమైగా డిఎస్పీ పరీక్ష కేంద్రం వద్ద ఒక డిఎస్పి, 12, సిఐలు, ఎస్ఐలతో పాటు, 130 మంది పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులను ఏర్పాటు చేశారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నుండి బీడిపల్లి ,బ్రాహ్మణపల్లి వైపు ఎటువంటి వాహనాలను అనుమతించబడవని, ప్రజలు కూడా పరీక్ష జరిగే సమయంలో అటువైపు వెళ్ళకూడదున్నారు. కేవలం డీఎస్సీ పరీక్ష రాసే అభ్యర్థులను మాత్రమే అటువైపు అనుమతిస్తారని పోలీసులు విజ్ఞప్తి చేశారు. కావున ప్రజలు ఇందుకు సహకరించాలని కోరారు. బస్సుల్లో వచ్చే అభ్యర్థులకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వద్ద ఆటోలు సిద్ధంగా ఏర్పాటు చేయడం జరిగిందని, ఆటోలలో సంస్కృతి కాలేజీ వద్దకు కూడా రావచ్చన్నారు. అభ్యర్థులు తమ సొంత వాహనాలలో వచ్చేవారు సంస్కృతి కాలేజ్ ఎదురుగా ఉన్న గంగమ్మ గుడి వద్ద పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, తమ వాహనాలను అక్కడ నిలుపుకోవాలని సూచించారు. ఈ మెగా డీఎస్సీ పరీక్షలు ఎంతో పగడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలు జరుగు సమయంలో ఎవరైనా అనవసరంగా వదంతులు సృష్టిస్తే పోలీస్ శాఖపరంగా చర్యలు తప్పవని ,అలాంటి వాటిని సోషల్ మీడియాలో ఎవరైనా పోస్ట్ చేసిన అందుకు గ్రూప్ అడ్మిన్ లే బాధ్యులవుతారని హెచ్చరించారు.

ప్రమాణ స్వీకారం కు విచ్చేసి ఆశీర్వదించండి

డి. హిరేహాళ్, జూన్ 5, (ప్రభాతవార్త)

ప్రమాణ స్వీకారం కు సిద్ధమైన హనుమంతరెడ్డి

రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా తెలుగుదేశం కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులు, ఉద్యోగులు ప్రమాణ స్వీకార కార్యక్రమం కు హాజరై తనతో పాటు తమ కమిటీ సభ్యులను ఆశీర్వదించాలని కాబోయే నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతరెడ్డి గురువారం ఓ ప్రకటన ద్వారా కోరారు. రాయదుర్గం పట్టణం లోని మార్కెట్ యార్డ్ ఆవరణలో ఈనెల 8న రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందులో నియోజకవర్గంలోని రైతులు కూడా పాల్గొని తనకు, తమ కమిటీ సభ్యులకు ఆశీస్సులు అందించాలని ఆయన ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమం కువ్యాపారులు,శ్రేయోభిలాషులు, కూటమిసభ్యులు అందరూహాజరై ప్రమాణ స్వీకార మహోత్సవమును విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

రెవెన్యూ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా

గుత్తి, జూన్ 5 ప్రభాతవార్త

రేషన్ సరుకులు పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకై రాష్ట్ర ప్రభుత్వం నగదు బదిలీ విధానాన్ని ప్రవేశపెట్టనున్నదని ఆరోపిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యదర్శి నిర్మల మాట్లాడుతూ ఈ విధానం వల్ల పేద ప్రజలు నష్టపోతారని ఆరోపించారు. తక్షణమే ఈ నిర్ణయం ఉపసంహరించు కోవాలని కోరుతూ డిప్యూటి తహశీల్దార్ లలితకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, రేణుక, మల్లేష్, మల్లికార్జున, రాము, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం కార్యకర్తలు ధర్నా చేస్తున్న దృశ్యం

ఆమిద్యాల సర్పంచ్ కుమార్తె వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే

-నూతన వధూవరులను ఆశీర్వదించిన వై.విశ్వేశ్వరరెడ్డి

ఆమిద్యాల సర్పంచ్ శ్రీరాములు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులతో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉరవకొండ, జూన్ 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామ సర్పంచ్ శ్రీరాములు కుమార్తె రూప (శ్రావణి) వివాహ వేడుకలకు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి హాజరయ్యారు. కర్నాటక రాష్ట్రం బళ్లారిలోని హాస్పేట్ రోడ్డులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనంలో గురువారం ఉదయం పవన్‌కళ్యాణ్‌తో రూప వివాహం వైభవంగా జరుగగా ఆయనతోపాటు వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్దఎత్తున హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్‌కుమార్, సీనియర్ నాయకులు బి.తేజోనాథ్, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆమిద్యాల రాజేష్, ఉరవకొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆమిద్యాల మల్లప్ప, రాకెట్ల దయ్యాల నాగరాజు, దాదా, ప్యాపిలి వీరాంజి, తదితరులు ఉన్నారు.

ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం మొక్కలు నాటాలి

- ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో ఎంపీపీ, ఎంపీడీవో

ఉరవకొండ, జూన్ 5 ప్రభాతవార్త

మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ ఎం.నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి అవి పెరిగి పెద్దవయ్యేలా సంరక్షించాలని ఎంపీపీ ఎం.నరసింహులు, ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆవరణంలో గురువారం వారు మొక్కలునాటి నీరుపోసారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ పెరుగుతున్న జనాభా,ప్రకృతి వైపరిత్యాలు, వాహనాలు, వివిధ పరిశ్రమల కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణం దెబ్బతింటోందన్నారు. వాతావరణ మార్పు జీవితాలను, ఆరోగ్యాన్ని వివిధ మార్గాల్లో ప్రభావితం చేస్తోందన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలను విరివిగా నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, లేబర్ ఆఫీసర్ శివప్రసాద్, ఉపాధిహామీ ఏపీవో విమల, మేజర్ పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రబియా, టీడీపీ, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్యారం కేశవానంద, వడ్డే ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నిరంతర విద్యుత్ సరఫరాకోసం మంత్రిసత్యకుమార్ చొరవ...!

ధర్మవరం, జూన్ 5(ప్రభాతవార్త)

విద్యుత్ శాఖ చీఫ్ జనరల్ మేనేజర్ డిఎస్ వరకుమ

12 నుండి పరికరాలు ఎంపికకు ప్రత్యేక గుర్తింపు శిబిరాలు

- వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి వినోద్ కుమార్

అనంతపురం న్యూటౌన్, జూన్ 5 ప్రభాతవార్త

భారత ప్రభుత్వంచే అనంతపురం జిల్లాలోని దివ్యాంగుల, వయోవృద్ధుల సహాయ జీవన పరికరాల పంపిణీ కొరకు జిల్లా పరిపాలన యంత్రాంగం అనంతపురం వారి సహకారంతో భారత ప్రభుత్వ కృతిమ అవయవాలు తయారీ సంస్థ ద్వారా అర్హత, అవసరత కలిగిన దివ్యాంగులను పరీక్షించి సహాయ పరికములకు ఎంపిక చేసేందుకు ప్రత్యేక గుర్తింపు శివరాలను ఏర్పాటు చేస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చేతి కర్రలు, వాకర్లు, మూడు కాళ్ల చేతికర్రలు, నాలుగు కాళ్ళ చేతి కర్రలు, చంక కర్రలు, వీల్ చైర్లు, చెవి వెనుక ధరించే వినికిడి యంత్రాలు, బ్యాటరీ ట్రైసైకిళ్లు, మూడు చక్రాల సైకిళ్లు, రోలేటర్స్, ఎంఎస్ కిట్స్, అంధుల చేతి వాచ్, అంధుల చేతి కర్రలు, వాయిస్ ఫోన్, ఎల్ బో క్రచస్, లెప్రసీ బాగైన వ్యాధిగ్రస్తులకు కిట్లు, డేసీ ప్లేయర్, ఎంఎస్ ఐడి కిట్స్, స్మార్ట్ కేన్, కృత్తిమ అవయవములు మొదలగు వివిధ రకములైన ఉపకరణాలు కొరకు గుర్తింపు శిబిరాలను నిర్వహి స్తున్నామన్నారు. ఈ శిబిరాలను ఈనెల 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 12న కళ్యాణదుర్గంలోని కేసి గవర్నమెంట్ స్కూలులో, 13న బుక్కరాయసముద్రంలో పెద్దమ్మ గుడి దగ్గర ఉన్న ఎంపీపీఎస్ స్కూల్లో, 14న అనంతపురం పిటిసి గ్రౌండ్ లో, 15న రాయదుర్గ లో నేసే పేట మోడల్ స్కూలులో, 17న గుంతకల్లులో భాగ్యనగర్‌లో ఉన్న ఎస్సార్ గవర్నమెంట్ హై స్కూల్లో, 18న తాడిపత్రి లోని 15వ వార్డు జూని యర్ గవర్నమెంట్ కాలేజ్‌లో శిబిరాలను నిర్వహిస్తున్నా మన్నారు. ఈ శిబిరాలకు దారిద్ర రేఖ పరిమితికి లోబడి ఆదాయము కల వారు, వారి భౌతిక అవసరాలను బట్టి సహాయ ఉపకరణ ముల వినియోగం తప్పనిసరి అయినవారు, అర్హతను బట్టి ఒక వ్యక్తి ఒక టి కంటే ఎక్కువ పరి కరములు అవసరం గలవారు అర్హులు అ న్నారు. ఈ శిబిరాలకు యూడి ఐడి కార్డు, ఆధార్ కార్డు, ఆలయ ధ్రువీకరణ పత్రం, నాలుగు ఫోటోలు, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ పత్రాలు రెండు సెట్లు జిరాక్స్ కాపీలు తెచ్చుకోవాల న్నారు. ఈ క్యాంపులకు అను కూలతను బట్టి వారి దగ్గరలో జరుగుతు ంటే అక్కడ హాజరై ఉపకరణములు కోసం నమోదు చేసుకోవచ్చునని సూచిం చారు. మరిన్ని వివరాలకు గ్రామ సచివాలయంలో సంప్రదించాలన్నారు.

వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి వినోద్‌కుమార్

ప్లాస్టిక్ వినియోగానికి శాశ్వతంగా స్వస్తి పలుకుదాం ప్రాణాలను కాపాడుకుందాం కమిషనర్ బాలస్వామి

అనంతపురం జూన్ 5 ప్రభాతవార్త

ప్లాస్టిక్ వినియోగానికి శాశ్వతంగా స్వస్తి పలుకుదామని నగర్ కమిషన్ బి బాలస్వామి నగర ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరంలోని టవర్ క్లాక్ సమీపంలో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఆయన గురువారం ప్రారంభించారు, ఈ స్టాల్లో అరటి బెరడుతో చేసిన ప్లేట్లు, మట్టి గ్లాసులు , క్లాత్ బ్యాగ్స్, జనపనార సంచులు, జనపనార మ్యాట్స్, చెక్కతో చేయబడిన వంట సామాగ్రి, ఆకులతో తయారైన విస్తర్లు, చెక్క స్పూన్స్, ఆకు కప్పులు, వెదురు బుట్టలు, ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భముగా కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ నగరం లోని ప్రజలు ప్లాస్టిక్ తో తయారు చేసిన వస్తువులు కాకుండా ప్రత్యామ్నాయంగా తయారు చేసిన వాటిని ఉపయోగిస్తే తొందరగా బూమిలో కరిగిపోతాయని కాని ప్లాస్టిక్ తో తయారు చేసిన వాటిని ఉపయోగించి మల్లి వాటిని పారవేస్తే ప్రజలతో పాటు జంతువులకు కూడా ప్రమధాం జరిగే అవకాశం వుంటుంధన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు నగరంలో ప్లాస్టిక్ ను ఎక్కడ విక్రయించకుండ జరిమానాలు విధించడంతో పాటు నిషేదిత/సింగల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకొని సీజ్ చేస్తున్నాం. అన్నారు. నగరంలోని సచివాలయ పరిశుద్య కార్యదర్శులు, అధికారులు అన్నీ దుకాణాల వద్దకు వెళ్ళి నిషేదిత, సింగల్ యూస్ ప్లాస్టిక్‌ను విక్రయిస్తుంటే జరిమానాలు విది స్తున్నా మన్నారు. ఇది నిరంతరం కొనసాగుతూనే వుంటుందని ఎప్పుడైనా షాపులను ఆకస్మికంగా తనికి చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కావున విక్రయ ధారులు ప్లాస్టిక్ ను అమ్మకూడదని ప్రజలు కూడా ప్లాస్టిక్ తో తయారు చేసిన వాటిని ఉపయోగించకుండా పర్యావర ణాన్ని కాపాడాల్సిన బాధ్యత వారి మీధ ఉందని గుర్తుంచుకోవ లన్నారు. ఈ స్టాల్ వద్ద సింగల్ యూస్ ప్లాస్టిక్ బదులుగా ప్రత్యామ్నాయాలు ప్లెక్సీ రూపములో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పావని, మెప్మా పీడీ విశ్వజ్యోతి, నగరపాలక సంస్థ మెప్మా సిబ్బంది, కమ్యూనిటి అర్గనైజర్స్ పాల్గొనడం జరిగింది.

ప్లాస్టిక్ రహిత స్టాల్ ను ప్రారంభించిన కమిషనర్

డీఈఓ ఆఫీస్ ఎదుట ఐక్య విద్యార్థి సంఘాల దగ్గర ధర్నా

అనంతపురం న్యూటౌన్, జూన్ 5 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలని పుస్తకాల పేరుతో వేల రూపాయల వ్యాపారం చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పృద్వి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం డిఈఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. జిల్లాలో ఓ కార్పొరేట్ విద్యాసంస్థలు సిబిఎస్సి ఈ అనుమతి లేకపోయినా విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ తల్లితండ్రులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పుస్తకాలను విద్యాసంస్థలు అమ్మకుండా ఆన్లైన్ ద్వారా జొమాటో, స్విగి రూపంలో ఇంటికి పుస్తకాలను పంపుతున్నారు.

జిల్లాలో విచ్చలవిడిగా సీబీ ఎస్సీ ఇంటర్నేషనల్ పేరుతో రూ.2 నుంచి 3లక్షల వరకు ఫీజులు వసూ లు చేస్తున్న విద్యా దోపిడి విద్య మాఫియా చేస్తున్నా.. విద్యాశాఖ అధికా రులు విద్యాసంస్థల వైపు కన్నెత్తి కూడా చూడడం కూడా వాళ్ళు ఇస్తున్నటు వంటి మామూళ్ల మత్తులో మునిగితే లుతున్నారని పేర్కొన్నారు, జిల్లా డీఈఓ నెల క్రితం కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ పుస్తకాల వ్యాపారం ముందస్తు అడ్మిషన్లు అనుమతులు లేకుండా నడుపుతున్న వాటిపైన త్రీ మాన్ కమిటీ నియమించి వాటిని అరికడతామని హామీ ఇచ్చినప్ప టికీ ఆ త్రీ మాన్ కమిటీ ఎటు వైపు పోయిందని ప్రశ్నించారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో సి బ్యాచ్ ఐకాన్ ఐపీఎల్ ఒలం పియాడ్ టెక్నో రకరకాల గ్రూపు లు ఏర్పాటు చేసి లక్షల రూ పాయల ఫీజుల దోపిడీ చేస్తున్నారని పేర్కొ న్నారు. జిల్లా విద్యాశాఖ అధి కారులు కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీనీ అరికట్టకపోతే పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు హను మంతు రాయుడు కోశాధికారి ఆంజనేయులు ఆఫీస్ బేరర్స్ నరసింహ వంశీ చందు మంజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ శివ గిరి శివ ఏఐఎస్బి విజయ్ ఇందు మనోజ్ వరుణ్ ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు నాని సమీర్ బాబ్జాన్ హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

వేసవి శిక్షణ శిబిరము ముగింపు కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, జూన్ 5 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సనల్ ఇంచార్జ్ శివనారాయణ శర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ అధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురంలో 28-04-20 25 నుంచి 06-06-2025 వరకు విద్యార్థిని విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాలు ఘనంగా నిర్వహించారు. వేసవి శిక్షణ శిబిరం నందు పర్సనాలిటీ డెవలప్మె ంట్ డాక్టర్ బృందా, శ్రీరాములు, మోటివేషన్, మహేష్ పుస్తకాలను చదివించి కథలను చెప్పి, విద్యార్థినీ విద్యార్థుల చేత కథలను చెప్పించారు. అదే విధంగా డ్రాయింగ్ పెయింటింగ్ వినోద్ కుమార్, ఇంగ్లీష్ గ్రామర్ ఇంగ్లీష్ జీకే హరి, యోగ మాస్టర్ ఆసనాలు వెంకటేశప్ప నేర్పించారు. కరాటే మాస్టం శ్రీనివా సులు, డాన్స్ మాస్టర్ రమేష్ కుమార్ నేర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు దాదాపుగా 250 మంది శిక్షణ పొందారు. హరీష్ కు మార్ యాదవ్ ఫౌండేషన్ వారు విద్యార్థిని విద్యార్థులకు ప్రతిరోజు ఉచితం గా ఇండియన్ ఎక్స్ప్రెస్ ఇంగ్లీష్ దినపత్రికను ఉచితంగా అందజేస్తున్నారు. వీరి ముఖ్య ఉద్దేశం స్పీక్ ఇంగ్లీష్, రైట్ ఇంగ్లీష్. నేడు (గురువారం) వేసవి శిక్షణ శిబిరము ముగింపు కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ చేత బహుమతి ప్రధానం, మోమెం టోస్, సర్టిఫికెట్స్ విద్యార్థినీ విద్యార్థులకు ఇవ్వబడును. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ

చంద్రయాన్ సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు బక్రీద్ కానుక పంపిణీ

బక్రీద్ కానుకలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, జూన్ 5 ప్రభాతవార్త

చంద్రయాన్ సేవా సమితి అధ్యక్షులు మోచి చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో రాబోవు బక్రీద్ పం డుగ సందర్భంగా బక్రీద్ కాను కను పేదలకు, ఫకీర్లకు అందించి తమ ఉదార గుణాన్ని చాటుకో వడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఆజాద్ నగర్‌లోని ఆదరణ సేవా హోమ్‌లో నిర్వహించడం జరిగి నది. ముఖ్య అతిథులుగా గౌరవనీ యులు దిశా డి. ఎస్.పి మహబూబ్ భాషా గారు, అబ్దుల్ రసూల్ అడ్వకేట్, ప్రణీత్ కుమార్ అడ్వకేట్, జిలాన్ భాష, హాజీ పీరా, ఆదరణ సేవా హోమ్ నిర్వాహకులు లాల్ భాష, ముంతాజ్ హాజర కావడం జరిగినది. తమకు బక్రీద్ కానుకను అందించినందుకు గాను పేదలు, ఫికీర్లు చంద్రశేఖర్ గారిని అభినందించడం జరిగినది.

శ్రీకృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

- పర్యావరణాన్ని అందరూ పరిరక్షించాలి బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ పల్లె కృష్ణ కిషోర్

అనంతపురం, జూన్ 5 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరం శివారులో ఉన్న శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళా శాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవము సందర్భంగా గురువారం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎన్.నారాయణరెడ్డి, పర్యావరణ శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్.నాగిరెడ్డి ఆధ్వర్యంలో బోధన , బోధనేతర సిబ్బందితోపాటుగా విద్యార్థిని, విద్యార్థులు కళాశాలలో దాదాపుగా 1000 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. పల్లె కృష్ణ కిషోర్‌రెడ్డి, మేనేజ్‌మెంట్ రిప్రెసెంటేటివ్ శ్రీకాంత్ రెడ్డి హాజరై ప్రత్యేకంగా నవగ్రహాలు, నక్షత్రాలు, రాసులుకి సంబంధించిన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థిని, విద్యార్థులుకు పర్యావర ణము మీద అవగాహనా కల్పిస్తూ మొక్కల యొక్క విశిష్టత గురుంచి తెలియపరిచి మొక్కలు నాటించారు. అలాగే ప్లాస్టిక్ వాడకం దానితో వచ్చే అన ర్థాల గురించి వివరించారు. అదే విధంగా ప్రజలు అందరు పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటి వాటిని పరి రక్షించి కాపాడా లని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ అరవింద, డాక్టర్. నాగరాజు, డాక్టర్ జీవన్, డాక్టర్ అనిల్, డాక్టర్ జవహర్ రెడ్డి, డాక్టర్ రంజిత్, డాక్టర్ శివరూప్, రూపావతి, డాక్టర్ బసవ రాజు, డాక్టర్ రామాంజి నేయులు, డాక్టర్ పవిత్ర, సాయినాథ్, డాక్టర్ యోగేష్, డాక్టర్ మంజుల, ప్రీతీ, వైష్ణవి, అఖిల, దీపిక, డాక్టర్ తోయిజాక్షితో పాటుగా దాదాపు 200 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యవరణం దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మొక్కలు నాటుతున్న కళాశాల ప్రతినిధులు

మొక్కలు నాటుతూ పచ్చదనాన్ని పెంపొందించండి

- గ్రామపంచాయతీల్లో మొక్కలు నాటిన ఎంపిడిఓ తేజోష్ణ

పామిడి, జూన్ 05 ప్రభాతవార్త

ప్రతిఒక్కరూ మొక్కలను నాటుతూ పచ్చదనాన్ని పెంపొందించి పర్యా వరణాన్ని పరిరక్షించాలని ఎంపిడిఓ తేజోష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని గ్రామపంచాయతీల్లో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపిడిఓ తేజోష్ణ ఉపాదిహామి సిబ్బంది, ఉపాధి శ్రామికులతో కలిసి మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలను నాటడం ద్వార ఆవి పెరిగి నీడనిస్తూ పర్యావరణాన్ని పరిరక్షిస్తాయని తద్వార వర్షాలు కురుస్తాయని తెలిపారు. భావితరాల భవి ష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రకృతిని కాపా డుకోవటానికి మొక్కలను నాటుతూ పచ్చదనాన్ని పెంపొందించి పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ఏపిఓ ఆదినారాయణమ్మ, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధి శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కను నాటుతున్న ఎంపిడిఓ తేజోష్ణ

ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయాలి ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ ముని ప్రసాద్

అనంతపురం వైద్యం, జూన్ 5 ప్రభాతవార్త

ప్రపంచాన్ని కాలుష్యం చేస్తున్న ప్లాస్టిక్‌ని అంతం చేసి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలని ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ముని ప్రసాద్ కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవా న్ని పురస్కరి ంచుకొని గురువా రం స్థానిక క్లాక్ టవర్ వద్ద జిల్లా అధికారులతో కలిసి పర్యావరణ ర్యాలీని ప్రారంభించారు ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రజలు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను గురించి వివరించారు. అనంతరం బట్ట సంచులను అధికారులకు పంపిణీ చేశారు. ప్రతి పౌరుడు కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు

పర్యావరణ దినోత్సవ ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

వైసీపీని తిరిగి అధికారంలోకి తీసుకురావటమే మా లక్ష్యం

- వైసీపీ ఆవిర్భావం నుండి నేను పార్టీకి విధేయుడినే - వైసీపీ జిల్లా పంచాయతీరాజ్ విభాగం ఉపాధ్యక్షులుగా పాళ్యం నారాయణరెడ్డి

పామిడి, జూన్ 05 ప్రభాతవార్త

వైసీపీని తిరిగి అధికారంలోకి తీసుకురావటమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆపార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మాజీ ఎంపీపీ పాళ్యం నారాయణరెడ్డి పేర్కొన్నారు. వైసీపీ అధినేత, మాజీ ము ఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు అనంత వెంకట రామిడ్డి పంచాయతీరాజ్ విభాగం ఉపాధ్యక్షులుగా నియమించిన నియామక ఉత్తర్వులను గురువారం మాజీ ఎంపీపీ పాళ్యం నారాయణరెడ్డి పత్రికలకు విడుదల చేశారు. వైసీపీ ఆవిర్భావం నుండి నేను పార్టీకి విధే యు డినే అని తెలిపారు. పార్టీని నమ్ముకున్న వారికి తగిన గుర్తింపు లభిస్తుందని ఎంపీపీగా ప్రజలకు సేవలు అందించి పార్టీ ఆవిర్భావం నుండి క్రియాశీ లకంగా వ్యవహరిస్తున్న నన్ను ఎనిమిదేళ్ళ పాటు రూరల్ కన్వీనర్‌గా నియమించిన అధిష్టానవర్గం ప్రస్తుత తరుణంలో జిల్లా పంచాయతీరాజ్ విభాగం ఉపాధ్య క్షులుగా నియమిచటమే అందుకు నిదర్శనం అన్నారు. పార్టీ నాపై ఉంచిన నమ్మ కాన్ని వమ్ము చేయకుండా పంచాయతీరాజ్ విభాగాన్ని బలోపేతం చేస్తూ నే రాబోవు ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తూ మరో సారి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డిని గెలిపించేందుకు సూనికుడిలా కృషి చేస్తానని పాళ్యం నారాయణరెడ్డి వెల్లడించారు. వైసీపీ పంచా యతీ రాజ్ జిల్లా ఉపాధ్యాక్షులుగా ఎన్నికైన పాళ్యం నారాయణరెడ్డికి ఆపార్టీ నాయకులు శ్రేణులు పలు వురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

పాళ్యం నారాయణరెడ్డి

మానవ ధర్మాన్ని నిర్వర్తించటం ప్రతిఒక్కరి ప్రథమ కర్తవ్యం

- ఎంఈఓ జయానాయక్ - గ్రంథాలయంలో ముగిసిన వేసవి శిక్షణా తరగతులు

పామిడి, జూన్ 05 ప్రభాతవార్త

ప్రతిఒక్కరూ మానవ ధర్మాన్ని నిర్వర్తించటం ప్రథమ కర్తవ్యం అని ఎంఈఓ జయా నాయక్ పేర్కొన్నారు. స్థానిక గ్రంథాలయంలో ఏప్రిల్ 28వ తేది నుండి జరిగిన వేసవి శిక్షణా తరగతులు గురువారం ముగి శాయి. ఈసందర్భంగా ఎంఈఓ జయా నాయక్ మాట్లాడుతూ చదువు భవిష్యత్తుకు మార్గాన్ని చూపిస్తుందని అందువల్ల విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యనభ్యసించి సమాజాన్ని చదువుతూ దేశాభివృద్ధిలో బాగస్వా ములు కావాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ఎంఈఓ-2 సత్యనారా యణ మాటాడుతూ గ్రంథాలయాలు సంపూర్ణ అక్షరాస్యతకు దోహదప డుతాయని తెలియజేశారు. గ్రంథాలయ అధికారిణి వెంకటలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనంను అలవాటు చేసుకోవటం ద్వార అనేక ప్రయోజనాలు కలుగు తాయని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొంది ంచటమే గ్రంథాలయశాఖ లక్ష్యం అన్నారు. అనంతరం వేసవి శిక్షణా తరగతుల్లో బాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యా ర్థులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శివప్రసాద్, విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంఈఓ జయానాయక్

అరవకూరులో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

కూడేరు, జూన్ 5 ప్రభాతవార్త

కూడేరు మండల పరిధిలోని అరవకూరు గ్రామంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అరవకూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో, శ్రీ సిద్ధప్ప ఈశ్వరుడు స్వామి దేవాలయం నందు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరవకూరు టీడీ పీ గ్రామ అధ్యక్షులు బంది శ్రీంాములు, మాజీ సర్పంచ్ కురుగుంట ప్రసాద్, పుట్టానరేష్, కురుబ శ్రీనివాసులు, బంది సంగప్ప, ఫిల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, శేఖర్, పుట్టా శ్రీనివాసులు, బట్టి సంగప్ప, బాష, కురుబ సిద్ధప్ప, క్రిష్టప్ప, విశ్వనాథ, ఏరికల రమేష్ వీరితోపాటు గ్రామ ప్రజలు పాల్గొని మొక్కలు నాటారు.

పాఠశాలలో మొక్కలు నాటుతున్న తెదేపా నాయకులు

వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెదేపా జిల్లా నాయకులు

కూడేరు, జూన్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఇప్పేరు గ్రామపంచాయతీ పరిధిలోని పి. నాగిరెడ్డి పల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ యూత్ కార్యకర్త మీనుగ వేణు వివాహం వారి స్వగృహ ములో అంగరంగ వైభవ ముగా జరిగింది. తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు భారీగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ముఖ్యంగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, అనంతపురం జిల్లా ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర నాయకులు రామలింగారెడ్డి వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, ప్రధాన కార్యదర్శి శివయ్య, మండల నాయకులు అరవ కూరు పుట్ట నరేష్, కడదరకుంట వెంకట నాయుడు, వడ్డే తిమ్మప్ప, నాగిరె డ్డిపల్లి నాగరాజు, ఇప్పేరు డీలర్ శివ, దేవరాజ్, కలగళ్ల కిరణ్, మన్నెపాక నరసింహులు, నారాయణపురం లక్ష్మన్న, నాగిరెడ్డి పల్లి హరి,రాజశేఖర్ రవి తదితరులు నూతన దంపతులను ఆశీర్వదించారు.

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న తెదేపా నాయకులు

మెగా డిఎస్‌సి-2025 నిర్వహణ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- జిల్లాలో 7 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 05 ప్రభాతవా

శుక్రవారం నుండి నిర్వహించే మెగా డిఎస్‌సి-2025 నిర్వహణ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మెగా డిఎస్‌సి-2025 నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెగా డిఎస్‌సి-2025, టీచర్స్ రిక్రూట్మెంట్ టెస్ట్‌ను జూన్ 6వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 7 కేంద్రాల్లో మెగా డిఎస్‌సి-2025 నిర్వహించడం జరుగుతుండగా, అనంతపురం నగరంలో ఐదు కేంద్రాలు, గుత్తి, తాడిపత్రి పట్టణాల్లో ఒక్కో కేంద్రం చొప్పున పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.00 వరకు, మధ్యాహ్నం 2,30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డిప్యూటి కలెక్టర్లు ప్రతిరోజు పరీక్ష కేంద్రాలకు వెళ్లి తనిఖీలు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు వెళ్లేందుకు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, సైన్ బోర్డ్స్ వుండాలన్నారు. పరీక్షల కోసం కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయా లన్నారు. డిఎస్‌సి నిర్వహించే కళాశాలల వివరాలు ఇలా వున్నాయి. రోటరీపురం వద్ద వున్న శ్రీనివాస రామానుజన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇటుకులపల్లి వద్ద వున్న అనంతలక్ష్మి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, హంపాపురం వద్ద వున్న శ్రీవెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ప్రసన్నాయనపల్లి వద్ద వున్న నేషనల్ కౌన్సిల్ ఫర్ ద చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా, గుత్తి సమీపంలో వున్న గేట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, తాడిపత్రి సమీపంలోని సి.వి.రామన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజ

04ATP05 FF_04ATP05 FF.qxd 05-06-2025 PM 11:46 Page 1

మొక్కలు నాటుదాం ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దాం

పంపనూరు నగరవనంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే,కలెక్టర్ - ప్రజల్లో చెట్టును కొట్టే విధానం మారాలి - నాటిన ప్రతి మొక్క మహావృక్షంగా ఎదగాలి ఎమ్మెల్యే పరిటాల సునీత

ఆత్మకూరు, జూన్ 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని పంపనూరు గ్రామ సమీపాన గల నగర వనంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి,వినోద్‌కుమార్,రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత, సిఎఫ్ఓ యశోదబాయి తదితరులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలును నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుద్దాం ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిదా ంతో పచ్చని పుడమిని భావితరాలకు అందిద్దాం అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా నగరవనంలో 400 మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వి,వి నోద్‌కుమార్,ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ చెట్లును నరకడం చాలా తేలికైన పనిఅని,అదే మొక్కను పెంచి వృక్షంగా మార్చడం ఎంత కష్టమో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని సూచించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంకల్పంతో రాష్ట్రంలో కోటి మొక్కలు, అనంతపురం జిల్లాలో 3 లక్షల 80 వేలు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు.నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత అటవీశాఖ సిబ్బందిదేనన్నారు.పీర్లపండుగ సమయంలో,విద్యుత్ లైన్‌లకు అడ్డు ఉన్నాయని కారణంతో చెట్లును విచ్చలవిడిగా నరుకుతుం టారని,ఇది సరైనది కాదన్నారు. పీర్లపండుగ రోజున ఎండిన,ఎక్కడైనా తొల గించ చెట్లును మాత్రమే వినియోగించాలని,పచ్చని చెట్లు ను నరక వదని ప్రజలకు సూచించారు. తెదేపా పరి పాలనలో సుబ్ర హ్మణే శ్వర,లక్ష్మి నరసింహస్వామి పుణ్య క్షేత్రాలకు సమీపాంలో పంపనూరు గ్రా మ ం వద్ద పర్యాటక ప్రాంతంగా మార్చాలని ఉదేశ్యంతో ఈ నగరివనంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .గత ప్రభుత్వ పాలనలో నగరివనం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్ర స్తుతం పార్కు అభివృద్ధికి నివేదిక ఇవ్వాలని అటవీశాఖ అధికారులకు ఎమ్మె ల్యే పరిటాల సునీత అదేశించారు.నగరివనంలో భక్తుకు ,పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా వనాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే సృష్టం చేశారు.ఈ కార్య క్రమంలో డిఆర్ఓ మాలోల ,ప్రొగ్రాం అధికారి గురుప్రభాకర్ ,ఆర్డీఓ కేశవనాయుడు,ఎస్టీసి రామ్మోహన్, అటవీశాఖ ఎఫ్ఆర్ ఓలు శ్రీనివా సులు,మధుబాబు, చంద్రశేఖర్, జడ్పీ సీఈవో రామ సుబ్బయ్య,డ్వామా పీడీ సలీం భాష,ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, ఎంపిడిఓ విజయలక్ష్మి,తహశీల్దార్ లక్ష్మినాయక్,అయా శాఖల అధికా రులు,అటవీశాఖ సిబ్బంది,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలకు నీరు పోస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్,ఎమ్మెల్యే పరిటాల సునీత

నగరవనం వద్ద అధికారులు,సిబ్బందితో ఫోటో దిగిన కలెక్టర్,ఎమ్మెల్యే

మొక్కలు నాటుదాం పర్యావరణం పరిరక్షించుకుందాం - కమిషనర్ బాలస్వామి

అనంతపురం జూన్ 5 ప్రభాతవార్త

ఇంటింటికి మొక్కలు నాటుదాం, పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం, ప్రతి ఒక్క పౌరుడు పాటించాలని నగరకమిషనర్ బాలస్వామి నగర ప్రజలకు పిలుపు నిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ,జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశాలు మేరకు గురువారము ఉదయము నగరంలో పెద్ద యెత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని అనంతపురము నగరపాలక సంస్థ నిర్వహించడం జరిగినది. ఇందులో బాగంగా నగరం లో ఎన్.టి.ఆర్ మార్గ్, వేణుగోపాల్ నగర్ రోడ్డు, లెక్చరర్స్ కాలనీ,రామచంద్ర నగర్, రైల్వే ట్రాక్, లెక్చరర్స్ కాలనీ పార్క్, నవోదయ కాలనీ,స్మార్ట్ సిటీ, 80 అడుగుల రోడ్,జే.ఎ.న్టి.యూ రోడ్, ఆ.ర్టి.ఒ ఆఫీస్ రోడ్, బుడప్ప నగర్,జన్మభూమి రోడ్,పి.టి.సీ రోడ్,లక్ష్మీ నగర్ మైన్ రోడ్,ఎల్.ఐ.జి రోడ్,జీసస్ నగర్ రోడ్,రాజీవ్ చిల్డ్రన్ పార్క్ ఎదురుగా, ఎ.స్బి.ఐ కాలనీ ఈ ఎల్ ఎస్ ర్,సంగమిత్ర కాలనీ,,శ్రీ నగర్ ఈ ఎల్ ఎస్ ఆర్, ఆదర్శనగర్,సంగమేశ్ నగర్,సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ,ఆదర్శ నగర్ ఎక్స్టెన్షన్,మారుతీ నగర్, శ్రీనగర్ కాలనీ 80 ఫీట్ రోడ్డు, నాయక్ నగర్ మైన్ రోడ్డు, శాంతి నగర్ నుండి గౌరవ్ గార్డెన్స్ వరకు మొత్తము రెండు వేల రెండు మొక్కలను నాటించేలా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భముగా నగరపాలక సంస్థ కమిషనర్ బి.బాలస్వామి మాట్లాడుతూ మొక్క లను నాటడముతో పాటు నా టిన మొక్కలను సంరక్షించేల ఒక్కొక్క మొక్కను ఒక్కొక్కరు దత్తత స్వీకరించి వాటియొక్క సంరక్షించే బాధ్యతను అప్పగించడం జరిగినది. పర్యావరణ పరి రక్షణకు ప్రజలంతా చొరవ చూపేలా చేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. ఇది కేవలం ఒక రోజు కార్యక్రమం మాత్రమే కాక, దీర్ఘ కాలిక పర్యావరణ పరి రక్షణకు ఉద్దేశించిన సదుద్దేశంతో ప్రారంభించబడిన కార్యక్రమం. చివరగోపచ్చదనమే భవిష్యత్తు భద్రతకి పునాది. ప్రతి ఉద్యోగి, నగర పౌరులు మొక్కను దత్తత తీసుకో వడం ద్వారా మన నగరాన్ని మరింత హరితంగా, ఆరోగ్యంగా మార్చే దిశగా ముందడుగు వేయాలి" అని కమిషనర్ బాలస్వామి తెలిపారు. ఈ కార్యక్రమములో, ఎస్.ఈ చంద్ర శేఖర్, డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పావని, ఈ ఈ షాకిర్ హుస్సైన్, నరసింహులు, అయ్యా డివిజన్లు కార్పొరేటర్లు, నగరపాలక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న కమిషనర్ బాలస్వామి

ప్రజా సమస్యలు తీర్చడమే నా ధ్యేయం ..!

మడకశిర టౌన్ జూన్ 5 ప్రభాతవార్త,

ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే నా ధ్యేయమని పలు వార్డులలో టీ టైం ప్రోగ్రాంలో ఎమ్మెల్యే రాజు. నియోజ కవర్గం అభివృద్ధే ధ్యేయంగా పనిచేయడం తన కర్తవ్యమని, దీనికోసం ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలు పరిష్కరిస్తానని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అ న్నారు. గురువారం పట్టణంలోని 13, 14 వార్డు ల్లో టీ టైమ్ విత్ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వార్డుల్లో ప్రజల వద్దకు ఎమ్మెల్యే వెళ్లి ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకు న్నారు. తమ ప్రాంతానికి ఎమ్మెల్యే స్వయంగా నడుచుకుంటూ రావ డం పట్ల పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. తాము ఎదుర్కొం టున్న సమస్యలపై ఎమ్మెల్యేకు ప్రజలు వివరించారు. ఓ వృద్ధురాలు ఎమ్మెల్యే వద్ద కు వచ్చి అయ్యా..మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి వెనుకభాగం లో ఉంటున్న తమ ఇంటికి దారిలేక నానా అవస్థలు పడుతున్నానని విన్నవిం చింది. దీంతో ఎమ్మెల్యే తక్షణమే స్పందించి తమ ఇంటికి వెళ్లే దారిని కొత్తగా నిర్మిస్తామని, అందుకు అవసరమైన చర్యలు తక్షణమే చేపడ తానని హామీ ఇవ్వగా ఆ వృద్ధురాలు ఆనందం వ్యక్తం చేసింది.మరు గుదొడ్ల నిర్మా ణానికి ప్రత్యేక పైపులైన్లు ఏర్పాటు :మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి వెనుక భాగంలో కొండ ప్రాంతంలో నివశిస్తున్న ప్రజలు తమ నివాసాల వద్ద మరుగుదొడ్లు నిర్మించుకునే వీలు లేకుండా పోయిందని, మరుగుదొడ్డి తవ్వ డానికి మొత్తం కొండభాగం కావడంతో ఇబ్బందులు పడుతున్నామని వాపో యారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులను పిలిపి ంచి, ప్రత్యేక పైపులైన్ల విధానం ద్వారా మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని, అవసరమైన వారికి మరుగుదొడ్లు నిర్మించి ఇవ్వాలని ఆదేశిం చారు. ప్రజలు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతుంటే ఇన్నాళ్లూ చూస్తూ ఎలా ఊరుకున్నారని అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. డ్రైనేజీల నిర్మాణానికి ప్రజలు కూడా బాధ్యతగా సహకరించాలి ...ప్రజల ఇళ్లల్లో నుండి మురుగునీరు రోడ్లమీదకు రావడాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సంబ ంధిత అధికారులను పలిచి, డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు తీసుకో వాలని, దీనికి అడ్డుగా ఉన్నవాటిని తొలగించేందుకు చర్యలు తీసుకో వాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు కూడా డ్రైనేజీల నిర్మాణాలకు సహకరిం చాలని, డ్రైనేజీ ప్రాంతాన్ని మెట్లు నిర్మించి, ఇతర నిర్మాణాలు చేపట్టి పూడ్చడం వల్ల మురుగునీరు రోడ్లపైకి వస్తోందని, దీనివల్ల ప్రజలకు అంటు రోగాలు కూడా వస్తాయనే విషయాన్ని గుర్తు చేశారు. మున్సిపల్ సిబ్బంది ప్రతిరోజూ వచ్చి చెత్త తీస్తు న్నారా? వీధిదీపాల నిర్వహణ సక్రమంగా ఉందా? మంచినీరు సమయానికి అందుతుందా? ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని ప్రజలను ఎమ్మెల్యే గారు అడిగి తెలుసుకున్నారు. పారిశు ధ్య నిర్వహణ విషయంలో మున్సిపల్ సిబ్బందికి ప్రజలు కూడా సహకరించాలని, అప్పుడే మడకశిర పట్టణం శుభ్రంగా ఉంటుందని తెలిపా రు. పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాల ని, ఈ విషయాలను కౌన్సిలర్లు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండి పర్యవేక్షి ంచాలని అన్నారు. వైద్యం అనం తరం రోగులు సంతృప్తితో ఆనందంగా ఇళ్లకు వెళ్లాలి ..మడకశిర ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడున్న రోగులతో ఎమ్మెల్యే స్వయంగా ముచ్చటించారు. ఆసుపత్రిలో అందుతున్న సదుపా యాలపై ఆరా తీశారు. వైద్య సదుపాయాలు అందించడంలో ఏమైనా లోపాలు ఉన్నాయా? సక్రమంగా వైద్యం అందుతోందా? డాక్టర్ల పనితీరు ఎలా ఉంది? అనే అంశాలపై ఎమ్మెల్యే రోగులను అడిగి తెలుసుకు న్నారు. తమకు నాణ్యమైన వైద్యం అందుతోందని రోగ్లు చెప్పడంతో ఎమ్మెల్యే వైద్య సిబ్బందిని అభినందిం చారు. సాధ్యమైనంత వరకు రోగులు సంతృప్తిగా వైద్యం చేయించుకుని తమ ఇళ్లకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆపధర్మ చైర్పర్సన్ వెంకట లక్ష్మమ్మ ,కౌన్సిల ర్లు నరసింహ రాజు, సుభద్ర నాగేంద్ర, సుజాత రమేష్, ఉమాశంకర్, హనుమంతు,ఏఈ, మురళి, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

వార్డులో ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రాజు

ప్రభుత్వాసుపత్రిలో రోగుల నుండి సమాచారం తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రాజు

ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ సామాజిక సేవలు అమోఘం

సేవా కార్యక్రమాలు చేయాలన్న ఆలోచన రావడమే గొప్పతనం - ఇన్ఫినిటీ సామజిక సేవా కార్యక్రమాలు మరిన్ని కాలాల పాటు కొనసాగాలి - ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు నగదు ప్రోత్సాహ బహుమతులను శాసనసభ్యులు అమిలినేని చేతుల మీదుగా అందజేత

కళ్యాణదుర్గం రూరల్ జూన్ 5 ప్రభాతవార్త

ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ సేవలు అమోఘం అని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కొనియాడారు. గురువారం పట్టణంలోని స్థానిక వాసవి కళ్యాణమండపం లో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన మోడల్ డీఎస్సి పరీక్ష ఫలితలలో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు ప్రోత్సాహ బహుమతుల ప్రధానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు, డీఎస్పీ రవిబాబు , ఎంఈ ఓలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ....నిరుపేద కుటుంబంలో పుట్టి ఉపాధ్యాయ వృత్తిలో జన్మించిన బద్దే నాయక్ సామజిక సేవా కార్యక్రమాలు చేయాలన్న ఆలోచన రావడం గొప్ప విషయం అన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు విమర్శలు వచ్చిన వాటిని పట్టించుకోకుండా ముందుకు సాగాలన్నారు. తన వంతుగా సహాయ సహకారాలు ఉంటాయ న్నారు.అలాగే ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చే అభ్యర్థులకు అవగాహన కోసం మోడల్ డీఎస్సి నిర్వహించి వారిని ప్రోత్సాహించడం సంతోషకరమన్నారు.ఈ ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరిన్ని కాలాల పాటు కొనసాగాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం మోడల్ డీఎస్సి పరీక్ష ల్లో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు మొదటి ర్యాంక్ నుండి 50 ర్యాంక్ వరకు నగదు బహుమతులు అందించారు. మొదటి బహుమతి రూ. 20వేలు, రెండో బహుమతి రూ. 15వేలు, మూడో బహుమతి రూ. 10వేలు, నాలుగు నుండి ఏడో ర్యాంక్ వరకు రూ. 7వేలు, 8నుండి 12వరకు రూ. 5000,13నుండి 17వరకు రూ. 3000,18నుండి20వరకు రూ. 2000 అలాగే 21నుండి 50వరకు 1000 నగదు బహుమతులను అభ్యర్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మాట్లాడుతూ నేను ప్రారంభంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు కొనసాగించానని, అయితే ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని అయితే మిత్రుల సహకారంతో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి వాటి ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నానని అన్నారు. కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు గారి స్ఫూర్తి తో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని అన్నారు. కళ్యాణదుర్గంలో ప్రతి రోజు పేదలకు సాయం చేస్తున్నారూ అని అన్నారు. అనంతరం ట్రస్ట్ ఎదుగుదలకు సహకరిస్తున్న మిత్రులకు, తోటి ఉపాధ్యాయులకు, మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిజేస్తున్నా అన్నారు.మోడల్ డీఎస్సి లో ప్రతిభ కనబరిచిన అభ్యర్తులు మరింత మెరుగ్గా ప్రతిభ కనబరచాలని కోరారు.



భవిష్యత్ తరాలకు ప్లాస్టిక్ రహిత వాతావరణం అందించాలి

పచ్చదనం పెంపొందించేందుకే వనం మనం - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

శ్రీ సత్య సాయి జిల్లా, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:

రానున్న భవిష్యత్ తరాలకు ప్లాస్టిక్ రహిత వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులు కావాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం పుట్టపర్తి పరిధిలోని ప్రశాంతి నిలయం వెనక వైపున ఉన్న ఎద్దుల కొండ నందు జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కలెక్టర్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిలు విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రారంభించిన వనంమనం కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యక్రమంలా కాకుండా సొంత కార్యక్రమంగా ప్రజలు, స్థానిక స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలన్నారు. జిల్లాలో నాలుగు లక్షల మొక్కలు నాటడమే లక్ష్యమని, ఇందులో ప్రజలే భాగస్వా ములని, ఇంటి ఆవరణలోనూ, బయట బహిరంగ ప్రదేశంలోను మొక్కలు నాటి వాతావరణ సమతుల్యతలో మార్పు తీసుకురావాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను ఉత్తమ బాధ్యతగా తీసుకొని సంరక్షించాలని కోరారు. ప్రజలందరూ ప్లాస్టిక్ రహిత వస్తువులు వినియోగించేలా చైతన్యవంతులు కావాల న్నారు.జిల్లాలో పచ్చదనం శాతం పెంచడమే లక్ష్యమని, ప్రతి మండలంలో, ప్రతి సచివాలయాలలో విరివి గా చెట్లు నాటే కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణే ప్రభు త్వ ధ్యేయం ఎమ్మెల్యే సింధూర రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దురదృష్టం పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారని పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. 1972 నుండి ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటునా న్నమన్నారు. ఈ సంవత్సరం జూన్ 5న ఒక వినూత్న పథ కాన్ని తమ ప్రభుత్వం ప్రారం భించిందని, "ఒక యూనిట్ – ఒక మొక్క – ఒక హరిత బాధ్య త" అనే నినాదంతో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నా యుడు రాష్ట్ర అభివృద్ధిని హరి త దిశలో నడిపిస్తున్నా రన్నా రు. వారి ప్రేరణతోనే, ఇటువ ంటి కార్యక్ర మాలు చేపడుతున్నామని తెలి పారు. అంతకు మునుపు సబికు లచే పర్యావరణ పరిరక్ష ణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్ర మంలో డిఎఫ్ ఓ చక్రపా ణి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, వ్యవసా య అనుబంధ రంగాల అధికారులు, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, పశుసంవర్ధక శాఖ శుభదాసు, ఏపీఎంఐపి పిడి సుదర్శన్, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మావతి, సాంఘిక సంక్షేమ శాఖ శివ రంగ ప్రసాద్, గిరిజన సంక్షేమ శాఖ మోహన్ రావు, ఇతర శాఖ ఉన్నతాధికారులు, సత్య సేవ ట్రస్ట్ ప్రతినిధులు, ఎన్జీవోలు, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎద్దుల కొండలో మొక్కలు నాటుతున్న జిల్లా కలెక్టర్ టి .ఎస్ .చేతన్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

మెరుగైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

కంబదూరులో ఆసుపత్రి నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

కంబదూరు ,మే 05 , ప్రభాత వార్త

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. కంబదూరు మండల కేంద్రంలో 1.90 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మితమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలను గురువారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రారంభించారు. అంతకమునుపు జిల్లా వైద్యాధికారులు , స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు ఘన పలికి, ఆసుపత్రి ఆవరణంలో చెట్లు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సురేంద్ర బాబు మాట్లాడుతూ నూతన ఆసుపత్రి భవనంలో ప్రభు త్వ వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఆ సుపత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉం టూ వైద్య సేవలను అంది ంచాలని వైద్యులను ఆదేశిం చారు. సీఎం చంద్ర బాబు నాయుడు సారథ్యంలో మరిన్ని ఆరోగ్య కేంద్రాలను నిర్మించి ప్రజలకు వైద్యా సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఇ.బి దేవి, ఆర్డీవో వసంత బాబు, తహ శీల్దార్ బాలకిషన్, స్థానిక వైద్యు లు రాజేష్, ఆసియా, ప్రవీణ్, ప్రసన్న కుమార్, వైద్య సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు .

ఆసుపత్రి భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టేందుకు చర్యలు

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దాం -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 5 ప్రభాతవార్త

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టే చర్యలు మొదలవుతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. పట్టణ ప్రాంతంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించే చర్యలు మొదలవుతాయన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దామని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎవరూ బొకేలను ఇవ్వరాదని అధికారులకు సూచించారు. ఈ విషయాన్ని ప్రజలు కూడా గమనించాలన్నారు. ఎవరూ కూడా ప్లాస్టిక్ బొకేలను ఇవ్వరాదని పూలు, మొక్కలను అందించాలని, అధికారులు, ప్రజలు అందరూ కూడా దీనిని పాటించాలని కోరారు. ప్రభుత్వ సమావేశాల్లో అధికారులంతా ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్‌ను వాడుతున్నారని, అలా కాకుండా ఎవరికి వారే స్టీల్ బాటిల్స్‌లో నీరు తెచ్చుకోవాలన్నారు. అన్ని రకాల ప్లాస్టిక్ వాడకాన్ని దశలవారిగా నిర్మూలించడాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ ఉపయోగించని జీవన విధానాన్ని అధికారులు, ప్రజలు అలవర్చుకోవాలని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో బారికేడ్లు పాత్ర కీలకం - జిల్లా ఎస్‌పి పి.జగదీష్

అనంతపురం కలెక్టరేట్,

జూన్ 5 ప్రభాతవార్త

ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో బారికేడ్లు పాత్ర కీలకమని జిల్లా ఎస్‌పి పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణకు దోహదం చేసే 100 బారికేడ్లను అందచేసిన అనంతపురం కిమ్స్ సవీరా యాజమాన్యాన్ని జిల్లా ఎస్‌పి అభినందించారు. జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో వీటిని గురువారం జిల్లా ఎస్‌పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా బారికేడ్లను అందచేయడం అభినందనీ యమన్నారు. వీటిని జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నియంత్రణకు మరియు రోడ్డు ప్రమాదాల కట్టడికి వినియోగిస్తామన్నారు. వివిఐపి బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపు, జన సమూహాల నియంత్రణ, ఒన్ వే అమలు ఇలా చాలా సందర్భాలలో బారికేడ్లు ఉపయోగపడతాయన్నారు. అనంతరం అనంతపురం కిమ్స్ సవీరా సిఒఒ సిద్ధారెడ్డిని జిల్లా ఎస్‌పి అభినందిస్తూ సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం కిమ్స్ సవీరా సిఒఒ సిద్ధారెడ్డి, సీనియర్ మేనేజర్ రాఘవేంద్రప్రసాద్, అనంతపురం డిఎస్‌పి వి.శ్రీనివాసరావు, ఏ.ఆర్ డిఎస్‌పి నీలకంఠేశ్వరరెడ్డి, సిఐలు వెంకటేష్‌నాయక్, రాజేంద్రనాథ్‌యాదవ్, శ్రీకాంత్‌యాదవ్, ఆర్ఐ బాబు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, ఆర్ఎస్ఐ బాబ్జాన్, తదితరులు పాల్గొన్నారు.

సవీరా సిఒఒ సిద్ధారెడ్డిని జిల్లా ఎస్‌పి సన్మానిస్తున్న దృశ్యం

మొక్కలు నాటే ఉద్యమానికి కలసి రండి.

రాయదుర్గం వనమహోస్థావంలో మొక్కలు నాటిని ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం జూన్ 5 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ కోసం విరివిగా మొక్కలు నాటేందుకు కదలాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా రాయదుర్గం పట్టణంలో వాటర్ ప్లాంట్ వద్ద గురువారం ఆయన మొక్కలు నాటి వనమహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు, పంచాయతీ రాజ్, పర్యావరణ అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆశయానికి బాసటగా నిలుస్తమన్నారు. అమరావతిలో గురువారం వారు వన మహోస్థవం నిర్వహించారన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహనతో మెలగాలన్నారు. రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా ఈ యేడాది కనీసం లక్ష మొక్కలు న